దేశానికే ఆదర్శంగా తెలంగాణ

పెద్దపల్లి: విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

కాల్వశ్రీరాంపూర్: జెండా వందనం చేస్తున్న అధికారులు , ప్రజాప్రతినిధులు

ధర్మారం: జాతీయ జెండా ఎగురవేస్తున్న జితేందర్ రావు

ఫర్టిలైజర్‌సిటీ : తెలంగాణతల్లి చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీ

కోల్‌సిటీ : జెండావందనం చేస్తున్న మేయర్, కమిషనర్, అధికారులు

పెద్దపల్లి : తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

పెద్దపల్లి, మే2: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జడ్పీ చైర్మన్ జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మండిగ రేణుక, ఓదెల జడ్పీటీసీ గంట రాములు, జడ్పీ సీఈవో నరేందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ జాతీయ పతాకం ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయ్యప్ప దేవాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు, కో -అప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్, జూన్ 2: పెద్దపల్లి మండల పరషత్ కార్యాలయంలో ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్‌గౌడ్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జీ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీవో సుదర్శన్, వైస్ఎంపీపీ ముత్యాల రాజయ్య, ఎంపీటీసీలు జక్కుల రుక్మమ్మ, మందల సరోజిని రాంరెడ్డి, పందిల్ల లక్ష్మణ్, జనగామ లక్ష్మి రాజేశం, ఉపాధి హామీ ఏఈ రాజయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హబీబ్ ఉర్ రహమాన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎలిగేడు మండలంలో

ఎలిగేడు, జూన్ 2: స్థానిక తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ జే స్వర్ణ జెండా ఎగుర వేశారు. ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ స్రవంతి, గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు జెండా ఎగురవేశారు. ఎంపీడీవో భాస్కరరావు, కార్యదర్శులు, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్,జూన్2 :మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, జీపీ కార్యాలయాల్లో జాతీయ జెండాఎగుర వేసి గౌరవ వందనం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, తహసీల్దార్ జాహెద్‌పాషా, ఎంపీడీవో రామ్మోహనాచారి, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, విండో చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, ఎంపీవో గోవర్ధన్, డాక్టర్ సురేశ్, ఏవో నాగార్జున, ఏపీఎం కనుకయ్య, ఏపీవో మంజుల, ఎంపీటీసీ లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, జూన్ 2 : ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, తహసీల్దార్ బషీరొద్దీన్, ఏవో ప్రత్యూష, ఎంఈవో కవిత, వైద్యాధికారి సంపత్‌రెడ్డి, వెటర్నరీ డాక్టర్ అజారొద్దీన్, సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, విద్యుత్ ఏఈ అశోక్, ఎస్ఐ శ్రీధర్ ఆయా కార్యాయాల్లో జాతీయ పతాకాలు ఎగుర వేశారు. వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, ఎంపీటీసీలు తమ్మడవేని మల్లేశం, దండె వెంకటేశం, అమరగాని మమత, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, ఎంపీడీవో పద్మజ, ఎంపీవో కిరణ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దారబోయిన నరసింహం, నాయకులు కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, లాల్‌మహ్మద్, కొప్పుల మహేశ్, అడువాల తిరుపతి, అంకూస్, సంకెండ్ల లక్ష్మణ్, మానుమండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధర్మారంలో..

ధర్మారం, జూన్ 2: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, ధర్మారంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పూస్కురు జితేందర్ రావు, తహసీల్దార్ రజిత, ఎస్సై సత్యనారాయణ, హెడ్మాస్టర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి ,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నాడెం శ్రీనివాస్, ధర్మారం ఎంపీటీసీ సభ్యుడు తుమ్మల రాంబాబు, ఎండీ రఫీ, మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత పాల్గొన్నారు.

ఓదెల, జూన్ 2: ఎంపీపీ కునారపు రేణుకాదేవి, తహసీల్దార్ యాకన్న, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌రెడ్డి, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, జీపీల్లో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఎగుర వేశారు. కార్యాలయాల్లో రంగు, రంగులపేపర్లతో అంటించి పండుగను తలపించే విధంగా వేడుకలను నిర్వహించారు. ఓదెలలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ తిరుపతి, సింగిల్ విండో సీఈఓ గోలి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ గంగాధర రమేశ్ గౌడ్

అమరుల త్యాగాల స్ఫూర్తితో సేవలందించాలి

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 2: అమరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పోలీసులకు సూచించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకోని కమిషనరేట్ కార్యాలయంలో సీపీ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం సేవా పతకం పొందిన పలువురు పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బందికి సీపీ పోలీస్ మెడల్స్ అందజేశారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ ఎస్వీ రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, స్పెషల్ బ్రాంచీ ఇన్‌స్పెక్టర్ రమేశ్‌బాబు, రాజమౌళి, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ బీ స్వామి, ఇంద్రసేనారెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ జాడి నరసింహులు, ప్రతాప్, సురేందర్, ఏవో అశోక్‌కుమార్, సీఐలు బీ సత్యనారాయణ, అజయ్‌బాబు, కమిషనరేట్ పరిధిలోని ఉన్నతాధికారులు ఉన్నారు. గోదావరిఖనిలోని అదనపు జిల్లా న్యాయస్థానంలో అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాస్‌రావు, మున్సిఫ్ కోర్టు కాంప్లెక్స్‌లో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ మంజుల జెండా ఎగురవేశారు. రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్ దుర్వ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తౌటం సతీశ్, జవ్వాజి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు రామటెంకి శ్రీనివాస్, అనురాధ, పులిపాక ప్రవీణ్‌కుమార్, వరలక్ష్మీ, న్యాయవాదులు బీ అమరేందర్‌రావు, చందాల శైలజ, నడిపల్లి కిషన్‌రావు, కొసన శ్రీనివాసరావు ఉన్నారు.

ఆర్ఎఫ్‌సీఎల్‌లో..

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్‌సీఎల్) ఉద్యోగులు ఉత్సహంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఆర్ఎఫ్‌సీఎల్ సీజీఎం ఉదయ్ రాజ్‌హన్సు జాతీయ జెండా ఎగురవేశారు.

రామగుండం బల్దియాలో..

కోల్‌సిటీ, జూన్ 2: రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బంగి అనిల్‌కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. అమరవీరులకు నివాళులర్పించి మౌనం పాటించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీకాంత్, కార్పొరేటర్లు కృష్ణవేణి, కన్నూరి సతీశ్, కొలిపాక సుజాత, అడ్డాల స్వరూప, బాల రాజ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు,ఏఈలు మునీందర్, చంద్రమౌళి, ఏసీపీ శ్రీనివాస రావు, సూపరింటెండెంట్ మనోహర్,ఆర్ఐ శంకర్ రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో జెండా ఎగురవేశారు. తొలి దశ, మలి దశ ఉద్యమంలో అమరులైన వారికి నివాళులర్పించారు. అనంతరం నీలి రరంగు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ నాతరి రాయమల్లు, శ్రమశక్తి అవార్డు గ్రహీత దేవ వెంకటేశం, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బొంకూరి మధు, సంఘం నాయకులు శనిగరపు రామస్వామి, ఇరుగురాల కిష్టయ్య, మంతెన లింగయ్య, శ్రీనివాస్, దుబాసి బొందయ్య, పెఇరక రవి, రామస్వామి, మల్లేశ్, హనుమంతు తదితరులున్నారు.

ఎన్టీపీసీలో..

జ్యోతినగర్, జూన్ 2: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని జ్యోతి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమలో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు జాతీయ జెండాను ఎగురవేసి జ్యోతిప్రజ్వలన చేశారు. ఇక్కడ ఎన్టీపీసీ ఎన్‌బీసీ మెంబర్ బాబర్ సలీంపాషా, జీఎంలు, ఏజీఎం హెచ్ఆర్ బీజోయ్ కుమార్ సిద్దర్, ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు ఉన్నారు.

పాలకుర్తి మండలంలో..

పాలకుర్తి, జూన్2: ఎంపీపీ గంగాధరరమేష్‌గౌడ్, ఎంపీడీవో శశికళ జాతీయ జెండా ఎగురవేశారు. మండలంలోని అన్ని జీపీల్లో కార్యదర్శులు జెండా ఎగుర వేశారు. బీఆర్ఎస్ నాయకులు స్వీట్లు పంపిణీచేశారు. వైస్ఎంపీపీ ఎర్రంస్వామి, అనసూయరాంరెడ్డి, ఎంపీటీసీలు ఎంఏ అతిక్, బండారిశ్రీవాణి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సర్వర్‌పాషా, మాజీ సర్పంచ్‌లు గోంద్రచందర్, చింతికింది సత్యనారాయణ, కొప్పురాజేశం, పున్నంసాగర్, మాజీ ఉపసర్పంచ్‌లు పుట్టరంజిత్, మాదాసు సతీష్, రాజేందర్, ఉద్యమకారులు ఖాదర్ పాషా, సతీశ్, నాయకులు ముల్కల కొమురయ్య, ముత్యంసంతోష్‌గౌడ్, మదాసు అరవింద్, బండి శ్రీనివాస్‌గౌడ్, తిరుపతి పాల్గొన్నారు.

జూలపల్లి : జెండా వందనం చేస్తున్న ఎంపీపీ రమాదేవి, ప్రజాప్రతినిధులు

ఎలిగేడు : జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ స్వర్ణ , తదితరులు

పెద్దపల్లి రూరల్ : జెండావందనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి

గోదావరిఖని, జూన్ 2: అమరుల త్యాగ ఫలితం, సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న రాష్ట్రంలో బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ఆవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని ఆర్జీ-1 కార్యాలయ ఆవరణలో సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మీ శ్రీనివాస్‌తో కలిసి జాతీయ జెండా ఎగురవేశారు. ప్రొఫెసర్ జయశంకర్, అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుర్పించారు. తెలంగాణ రన్‌ను జెండా ఊపి పారంభించారు. అనంతరం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జీఎం కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీలో ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు, భవానీ, పోతరాజుల వేషధారణల మధ్య చౌరస్తాకు చేరుకున్నారు. కళాకారుల నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. ఇక్కడ ఎస్వో టు జీఎం రామ్మోహన్, ఏజీఎం పర్సనల్ సీహెచ్ లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచీ సెక్రటరీ ఆరెల్లి పోశం, సీఎంవోఐ కార్యదర్శి కోలా మల్లేశ్, క్రాంతి, ఏఎస్వో బైద్య, ఏరియా ఇంజినీర్ రామ్మూర్తి, పీఓ చంద్రశేఖర్, అధికారులు, ఏజెంట్ బానోతు సైదులు, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, అధికారులు డీవైసీఎంవో కిరణ్‌రాజ్, వరప్రసాద్, వెంకటరమణ, ఆంజనేయులు, ప్రభాకర్, బాల సుబ్రహ్మణ్యం, జితేందర్ సింగ్, ధనలక్ష్మీబాయి, తిరుపతి, ఎన్‌వి రావు, సీనియర్ పీవో సారంగపాణి, శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, రాజు సదానందనం, యూనియన్ నాయకులు ఉన్నారు.

గోదావరిఖని : గౌరవ వందనం స్వీకరిస్తున్న ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్

టీబీజీకేఎస్ కార్యాలయంలో

తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కేంద్రం కార్యాలయంలో అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్జీ- 1 ఇన్‌చార్జి వడ్డెపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో నాయకులు మాదాసు రామ్మూర్తి, చెలుపురి సతీశ్, దూట శేషగిరి, వాసర్ల జోసెఫ్, పొలాడి శ్రీనివాసరావు, రాజేశం, రోడ్డ సంపత్, పులిపాక శంకర్, కొండ్ర అంజయ్య, సాయి చరణ్, ఉప్పులేటి తిరుపతి, దిడ్డి లక్ష్మణ్, కండె ప్రసాద్, కళాధర్, రాజ్‌కుమార్, పర్లపల్లి అభిషేక్, మురళి, శ్రీశైలం, ఆరిఫ్, ప్రదీప్, గోపి ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి, అమరులకు సంతా పంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. పీసీసీ కార్యదర్శి కాల్వ లింగస్వామి, ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్, ముస్త ఫా, గట్ల రమేశ్, యుగేందర్, దీటి బాలరాజ్, అడ్డా ల రామస్వామి, బారాజ్‌కుమార్, దాతు శ్రీనివాస్, నజీముద్దీన్, గుంపుల తిరుపతి, సతీశ్, యాకూబ్, తదితరులు పాల్గొనగా, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అమరుల స్తూపం వద్ద నివాళులర్పించారు.ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ, నాయకులు ఈనరేశ్, దుర్గయ్య, కొమురయ్య, బాబు,మొండయ్య, రాంకీ, రవికుమార్, సదానం దం, జీ రాములు ఉన్నారు.

ఆర్జీ-2లో

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 2 : రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలను ఆర్జీ-2 డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా షిర్కే బస్టాండ్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జీఎం కార్యాలయంలో జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జీఎం రెస్క్యూ వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, ప్రాజెక్టు అధికారి, అధికారుల సంఘం నాయకులు మధుసూదన్, ఏరియా సేఫ్టీ అధికారి బచ్చ రవీందర్, ఎస్‌వోటు జీఎం వెంకటేశ్వర్ రావు, డీజీఎంలు జీ రాజేంద్రప్రసాద్, మురళీకృష్ణ, ఎర్రన్న, ధనుంజయ్, సునీత, డాక్టర్ మహిపాల్, సీనియర్ పీవోలు వేణుగోపాల్, వంశీధర్ పాల్గొన్నారు.

సింగరేణి ఆర్జీ-3 ఏరియాలో

రామగిరి, జూన్ 2: ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీఎం కార్యాలయంలో జీఎం సుధాకర్‌రావు జాతీయ జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీఎం కార్యాలయం నుంచి రాణి రుద్రమదేవి స్టేడియం వరకు నిర్వహించిన తెలంగాణ రన్‌లో సింగరేణి అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు పాల్గొన్నారు. ధూంధాం పాటలు, జానపద నృత్య ప్రదర్శనలతో అలరించారు. అనంతరం స్టేడియంలో అమరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. సాయంత్రం జరిగిన వేడుకల్లో ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎంవెంకటేశ్వర్లు, ఇతర అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఉత్తమ ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమాల్లో ఏఐటీయూసీ సెక్రెటరీ రామచంద్రారెడ్డి, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటరమణ, ఎస్‌వోటు జీఎం రఘుపతి, సత్యనారాయణ, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర్ ఆవు, ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారులు రాజేందర్, రమేశ్, డీజీఎం పద్మరాజు, పీఎం రవీందర్ రెడ్డి, వివిధ గనుల అధికారులు పాల్గొన్నారు.

గోదావరిఖని : జెండా ఎగురవేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

యైటింక్లయిన్ కాలనీ : అమరవీరుల స్తూపానికి పూలమాలవేస్తున్న జీఎం

ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

మంథని/మంథని రూరల్, జూన్ 2: రాష్ట్ర అవతరణ వేడుకలను మంథని పట్టణంతో పాటు మండలంలోని 34 పంచాయతీల్లో ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో హనుమానాయక్, సీఐ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేశ్ రెడ్డి, మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చాట్ల పరిశయ్యలతో పాటు మండలంలోని 34 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. రాజకీయ, కుల, ప్రజా సంఘాల నాయకులు ఆయా కార్యాలాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కొండ శంకర్, మంథని ఆర్డీవో కార్యాలయం ఏవో తూము రవీందర్, తహసీల్దార్ రాజయ్య, ఎస్ఐలు వెంకటకృష్ణ, రాణి, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ దొమ్మని లక్ష్మణ్, ప్రజాప్రతినిధులు, నాయకులు వీకే. రవి, కొమ్మిడి స్వరూప్, శశిభూషణ్ కాచే, శ్రీరాంభట్ల సంతోషిణి, చొప్పకట్ల హన్మంతరావులతో పాటు అధ్యాపకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్:ఎంపీపీ రాచకొండ లక్ష్మి, తహసీల్దార్ ఆరిఫొద్దీన్, పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు జాతీయ జెండాను ఎరుర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ముత్తారంలో..

ముత్తారం, జూన్ 2: ఎంపీపీ జక్కుల ముత్తయ్య, తహసీల్దార్ సుమన్, ఎస్ఐ మధుసూదన్ రావు, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మండల వైద్యాధికారి అమరేందర్ రావు, పంచాయతీల్లో కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు. వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

రామగిరి మండలంలో...

రామగిరి, జూన్ 2: స్థానిక మండల పరిషత్‌లో ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో శైలజారాణి, కాంగ్రెస్ ప్రచార కమిటీ అధ్యక్షుడు ముస్త్యాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కాట సత్యం,కెక్కర్ల స్వరూప, మాజీ సర్పంచ్ లింగన్న, సూపరింటెండెంట్ , సిబ్బంది పాల్గొన్నారు.

మంథని : జెండా వందనం చేస్తున్న అధికారులు

ముత్తారం : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ జక్కుల ముత్తయ్య

కమాన్‌పూర్: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ లక్ష్మి

యువకుడిపై హత్యాయత్నం

ధర్మారం, జూన్ 2 : మండలంలోని కటికనపల్లిలో రేండ్ల నరేశ్ (40)పై ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హత్యాయత్నం చేశారు. స్థానికుల కథనం ప్రకారం నరేశ్ ఇంటి వద్ద ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు పదునైన ఆయుధాలతో దాడి చేయగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం కరీంనగర్‌కు 108లో తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఎస్సై సత్యనారాయణ నరేశ్ పరిస్థితి తెలుసుకున్నారు. కాగా ఈ ఘటనపై ఫోన్‌లో వివరణ కోరే ప్రయత్నం చేయగా ఎస్సై స్పందించలేదు. నరేశ్‌పై జరిగిన హత్యాయత్నంపై వివరాలు తెలియరాలేదు.

రైతువేదికలో కుర్చీలు ధ్వంసం

కాల్వశ్రీరాంపూర్, జూన్2: పెగడపల్లి రైతువేదికలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి, కుర్చీలు ధ్వంసం చేసినట్లు ఏఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం జెండా ఆవిష్కరణ కు రైతు వేదిక వద్దకు వెళ్లగా తాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా ఆరు కుర్చీలు ధ్వంసమై ఉన్నాయి. ఈ విషయమై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి, పోలీస్‌స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు ఏఈవో తెలిపాడు.

ఈదురు గాలుల వర్షం

మంథని/మంథని రూరల్/ముత్తారం/ జూలపల్లి/ పెద్దపల్లి రూరల్/సుల్తానాబాద్ రూరల్, జూన్ 2: జిల్లాలో పలు చోట్ల ఈదురుగాలులో కూడిన వర్షం కురి సింది. మంథని మండలం ఉప్పట్లలో బిరుదు సత్తయ్య ఇంటిపై తాటి చెట్టు కూలి పడి పోయింది. ముత్తారం మండలంలో పలు గ్రామాల్లో మండల కేంద్రంలోని ఓ తాటి చెట్టుపై, అడవీ శ్రీరాంపూర్ గ్రామంలోని శీల రాజయ్య ఇంటి సమీపంలో గల కొబ్బరి చెట్టుపై, సర్వారం గౌడకాని మెగిళి ఇంటి సమీపంలో టేకుచెట్టుపై పిడుగులు పడ్డాయి. దీంతో ఆయా గ్రా =మాల్లోని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. జూలపల్లి, మండలంలో దాదాపు అరగంట పాటు గాలి దుమారంతో ఇనుప రేకులు లేచిపోయాయి. బలమైన గాలులకు రహదారుల వెంట చెట్లు, కొమ్మ లు విరిగి పోయాయి. ఉరు ములు, మెరుపులకు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యంపై కప్పిన పరదాలు కొట్టుకు పోవడంతో రైతులు ఇబ్బం దులు పడ్డారు. పెద్దపల్లి మండలంలోని హన్మం తునిపేట, భోజన్నపేట శివారు ప్రాంతాల్లో చెట్లు విరిగి పడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతాయం ఏర్పడింది. సుల్తానాబాద్ మండలం రేగడి మద్ది కుంటలో గాలి దుమా రంతో కూడిన వర్షంలో పిడుగుపడి బల్ల శ్రావణ్‌కుమార్ అనే రైతుకు చెందిన ఎద్దు మృత్యువాత పడింది. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.60 వేల వరకు ఉంటుంది. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని బాధిత రైతుశ్రావణ్‌కుమార్ కోరుతున్నారు.

రాష్ట్ర అవతరణ వేడుకలకు జిల్లా నుంచి 94 మంది హాజరు.

పెద్దపల్లి, జూన్2: హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అవతరణ వేడుకలకు జిల్లా నుంచి 19 మంది అమరవీరుల కుటుంబ సభ్యులు, 75 మంది తెలంగాణ ఉద్యమకారులు హాజరైనట్లు డీఆర్డీవో రవీందర్ తెలిపారు. ప్రభుత్వ ఆహ్వానం మేరకు తెలంగాణ అమరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమకారులు పెద్దపల్లి నుంచి ఆదివారం ఉదయం 5 కార్లలో 19 మంది అమర వీరుల కుటుంబ సభ్యులు , ఒక బస్‌లో 51 మంది ఉద్యమకారులు, నాలుగు ఇతర వాహనాల్లో మరో 24 మంది ఉద్యమ కారులు హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now